జిల్లా టిడిపి కార్యలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లూరు,ఆగష్టు15ప్రభాతవార్త,వైద్యం : నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు బుదవారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఆధ్యక్షుడు అబ్దుల్ అజీజ్,పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డితో కలసి జాతీయ జెండాను ఎగురవేశారు. తదుపరి టిడిపి నేతలకు కార్యకర్తలకు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్రం రావడానికికారణమన్నారు. ప్రభుత్వాలు ,ప్రభుత్వాధికారులే కాకుండా ప్రజలు కూడా దేశం పట్ల భాద్యతగా వుండాలన్నారు. ఈ 78వస్వాతంత్రం ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందో,నూతన ప్రభుత్వం కూడా అంతే ఆనందాన్ని కల్గిస్తుందన్నారు.ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో సంస్కరణలు తీసుకోని రానుందని తెలిపారు. దేశంలోనేనెంబర్ వన్ రాష్టంగా ఆంధ్ర రాష్టం తయారవుతుందని చెప్పారు. గత ప్రభుత్వంలో లా అండ్ అర్డర్ సరిగా లేకబడుగు బలహీన వర్గాలను ఆడబిడ్డల అత్యాచారాలు జరిగాయాని, కూటమి ప్రభుత్వంలో వాటికి స్వస్తి పలుకుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పి చైర్మన్ చెంచల బాబుయాదవ్, టిడిపి కార్యదర్శులు జెన్ని రమణయ్య, రాజా నాయుడు,నన్నే సాహెబ్, మామిడాల మధు,సాభీర్ ఖాన్,పెంచల నాయుడు తదితరులున్నారు.

ఉత్తమ సిఐ అవార్డు అందుకున్న హైమారావు

బుచ్చి అక్టోబర్ 15 ప్రభాత వార్త : బుచ్చి అర్బన్ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న హైమారావు 78వ స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ,జిల్లా కలెక్టర్ ఆనంద్,జిల్లా ఎస్పి కృష్ణకాంత్ చేతులు మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. అనతికాలంలోనే పెండింగ్ కేసులను అత్యంత చాకచక్యం గా చేదించి ఉన్నతాధికారులు మన్ననలు పొందారు. ప్రెండ్లి పోలీసింగ్,సంఘ విద్రోహక చర్యలు చేసే వారి ఆటకట్టించడం వుంటివి చేసి ఆయన ప్రజల మన్ననలు పొందారు. సిఐ హైమారావు సేవలను గుర్తిం చి ఆయనకు ఉత్తమ సిఐ అవార్డు అందజేశారు. గతంలో అనేక సార్లు సిఐ అవార్డులు అందుకొని ఉన్నారు.

దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ముత్తుకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త : దేశాభివృద్ధి ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదానీ కృష్ణపట్నం పోర్టు సిఈవో జీజే రావు వెల్లడించారు. గురువారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అగ్రగామి దేశంగా నిలుస్తుందన్నారు. దేశాభివృద్ధిలో ఆదాని కృష్ణపట్నం పోర్టు అంతర్భాగంగా నిలుస్తుందన్నారు. చిత్తశుద్ధితో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్ట్‌లో 75 శాతం ఉద్యోగులు స్థానికులు పనిచేస్తున్నారని తెలియజేశారు. మనమందరం పోర్ట్ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆదాని వవిజయం మంచితనంతో వృద్ధి అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అందుకు పోర్ట్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్రమని వారి త్యాగాలను నిరంతరం స్మరించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రాణం కన్నా దేశం మిన్న అని మహానుభావులు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ఆదాని కృష్ణపట్నం పోర్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆదాని కృష్ణపట్నం పరిపాలన భవనంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఆదాని వరల్డ్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ జెండాను ఎగరవేశారు. విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పోర్ట్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఓఓ రాజన్ బాబు, గణేష్ శర్మ, జి. వేణుగోపాల్, మృత్యుంజయ రామ్, వెంకటేష్, భాస్కరన్, రమేష్ బాబు, వివిధ విభాగాలు హెచ్ఓడిలు ఉద్యోగులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పంద్రాగస్టు వేడుకలు

కోవూరు ఆగసు15ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మార్చి ఫాస్ట్‌ను ఎమ్మెల్యే స్వీకరించి వారికి అభివాదం చేశారు. కోవూరు ఇన్‌చార్జి సీఐ హైమారావు, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు ప్రత్యేకంగా గౌరవ తీసుకుని మార్చి ఫాస్ట్ కార్యక్రమాన్ని అందరినీ అలరింపజేసే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులను , వారి తల్లిదండ్రులను, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులను పలకరిస్తూ అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

కలెక్టరేట్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

నెల్లూరు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని జాతిపిత విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ లవన్న,పలువురు అధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగఫలంతో సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు దేశ ప్రజలందరూ పొందుతున్నారని, ఆ మహనీయులను స్మరించుకుంటూ వారు చూపిన సన్మార్గంలో పయనించి ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులకు కలెక్టర్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బోర్డు పై కలెక్టర్, అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి, డిసిఓ గుర్రప్ప, సమాచార పౌరసంబంధాల అధికారి కె. సదారావు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నెల్లూరులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత ప్రాంగణానికి చేరుకున్న ఎంపి అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్‌లు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ జిల్లా ప్రగతిని వివరించారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

అంగరంగవైభవంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

నెల్లూరు అర్బన్, ఆగస్టు 15, ప్రభాతవార్త : ఆధునిక సాంకేతికత అండగా గ్రామాలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి తద్వారా అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పుటకు ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పి కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకం క్రింద అర్హులైన ఒక లక్ష 65 వేల 940 మంది రైతు కుటుంబాలకు 2 వేల రూపాయిలు చొప్పున 17వ విడతగా 3 కోట్ల 31 లక్షల రూపాయిలు రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. అదే విధంగా 2024 ఖరీఫ్ కాలంనకు 50 శాతం రాయితీపై 5 వేల 828 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను 17 వేల 731 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. 2024 - 25 సంవత్సరంలో 38330 సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా కాగా, ఇప్పటి వరకు 23200 కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ రాష్ట్రీయ కృషి వికాష్ యోజన, నేషనల్ మిషన్ ఫర్ ఎడిబుల్ ఆయిల్, ఆయిల్ పామ్ పథకాల క్రింద 2 కోట్ల 55 లక్షల రూపాయిల రాయితీని 1153 మంది రైతుల ఖాతాల్లో జమ చేసామన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ అవస్థాపన నిధి క్రింద జిల్లాలో 25 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో 49 బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు మంజూరు కాగా 43 గోదాములు నిర్మాణము పూర్తి కాబడి సంఘాలకు అప్పగించామన్నారు. అదే విధంగా 78 టిఎంసిల స్థూల నిల్వ సామర్థ్యం గల సోమశిల రిజర్వాయరు క్రింద 2023 - 24 ఖరీఫ్ పంటలకు గాను 28431 టిఎంసిల నీటితో 341967 ఎకరాల ఆయకట్టు సాగు చేయబడిందని, అలాగే నెల్లూరు నగరంలో 83 కోట్లు 70 లక్షల రూపాయిలు వ్యయంతో సర్వేపల్లి కాలువ రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులు 40 శాతం పూర్తి చేస్తామన్నారు. జాఫర్ సాహెబ్ కాలువ గోడల నిర్మాణ పనులు 75 కోట్ల 3 లక్షల రూపాయిల వ్యయంతో పురోగతిలో ఉన్నాయన్నారు. అదే విధంగా9 కోట్ల 40 లక్షల రూపాయిల వ్యయంతో వెంకటాచలం మండలంలో సర్వేపల్లి రిజర్వాయరు శాశ్వత పునరుద్దీకరణ పనులు 60 శాతం పూర్తి చేస్తామన్నారు. అలాగే విడవలూరు మండలంలో ముదివర్తిపాలెం, ముదివర్తి మధ్యన పెన్నా నదిపై సబ్ మెర్సిబుల్ కాజ్ వే నిర్మాణ పనులు 81 కట్ల 60 లక్షల రూపాయిల వ్యయంతో పురోగతిలో ఉన్నాయ

చేజర్లలో 78 వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు

చేజర్ల ఆగష్టు 15 ప్రభాతవార్త చేజర్ల మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు,ప్రవేటు విద్యా సంస్దలలో గ్రామ సచివాలయాలలో ,ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్దులకు మిఠాయిలు పంపీణి చేశారు.అలాగే చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం స్వాతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి,సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, పాల్గోని జాతీయజెండా ఆవిష్కరించారు. అలాగే విద్యార్దిని విద్యార్దులకు ప్రభుత్వం అందజేసిన బ్యాగులను పంపీణి చేశారు. జెండా వందనం అనంతరం విద్యార్దులకు స్వీట్లు పంపీణి చేశారు. అనంతరం వారు స్వాతంత్ర సమరయోదులను వారు ఒక్కసారి మననం చేసుకున్నారు.వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈకార్యక్ర మంలో కళాశాలప్రిన్సిఫల్ దుర్గా ప్రసాద్, అధ్యాపకులు సందానిబాషా, తెలుగుదేశం పార్టీనాయకులు రావి కృష్ణారెడ్డి, విద్యార్దులు పాల్గోన్నారు.

పదోతరగతి విద్యార్దులకు నగదు ప్రోత్సాహం

చేజర్ల ఆగష్టు 15 ప్రభాతవార్త చేజర్ల మండలం తూర్పుకంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదోతర గతిలో ఉత్తమ పలితాలు సాదించిన విద్యార్దులకు నగదు ప్రోత్సహకం గురువారం అందజేశారు. పదో తరగతి ఫలితాలలో మొదటి స్దానం సాధించినటువంటి పి.హరిణికి 5 వేలు నగదు ను టి సుధాకర్ పేరున అందజేశారు. అలాగే ద్వితీయ స్దానం లభించిన పాటు ప్రణవికి ఓబుల వెంకటయ్య 2 వేలు నగదు ప్రోత్సహకం అందజేశారు. అలాగే మొదటి సాధించిన హరిణికి హింది ఉపాధ్యాయుడు టి.సురేష్ 5 వేలు నగదు అందజేశారు.పాఠశాలలో గణితంలో వందకు వంద మార్కులు సాధించిన విద్యార్దులకు నగదు ప్రోత్సహకం అందజేశారు.పాఠశాలలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్దిని విద్యార్దులకు మిఠాయిలు పంపీణి చేశారు.ఈకార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

కావలిలో ఉప్పొంగిన జాతీయ భావం

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్వీయ పర్యవేక్షణలో గురువారం కావలిలో జాతీయ భావం ఉప్పొంగింది. కావలి పట్టణ ట్రంకురోడ్డులో ఎయం జేకరీ సెంటర్‌లో అన్న క్యాంటిన్ ఎదురుగా రూపొందించిన వంద అడుగుల ఎత్తులో జాతీయ జెండా కావలికే తలమానికంగా నిలిచింది. మానసిక వైకల్యం కలిగిన ఐదుగురు చిన్నారుల చేత ఈ జాతీయ జెండాను కావలి ఎమ్మెల్యే ఆవిష్కరింపజేశారు. సొంత నిధులతో రూపొందించిన వంద అడుగుల జాతీయ జెండా ప్రాంతంలో ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్, మహనీయుల చిత్రపటాలతో ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు ఐ లవ్ కావలి అంటూ దేశభక్తి గీతాల నడుమ జెండాను ఆవిష్కరించారు. మువ్వెన్నెల జెండాల రెపరెపల మధ్య వేలాది మంది విద్యార్థులతో ట్రంకురోడ్డు కిక్కిరిసిపోయింది. కావలికి ఒక గుర్తింపు తీసుకురావాలని అది కావలికి తలమానికం కావాలని, విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించాలన్న భావనతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వంద అడుగుల ఎత్తులో జాతీయ జెండాను రూపొందించారు. ఒక ఐకానిక్ స్పాట్‌గా తీర్చిదిద్దారు. విద్యార్థులు ర్యాలీగా ఐ లవ్ కావలి వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు. జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య ఈ జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణమన్నారు. జాతీయ జెండాలోని రంగులు, అశోక చక్రం విశిష్టతలను తెలియజేశారు. 3.15 కోట్ల మంది త్యాగఫలం మనకు వచ్చిన ఈ స్వాతంత్రం అన్నారు. ప్రతి ఒక్కరు జాతీయ భావం పెంపొందించుకోవాలన్నారు. జాతీయ సమైక్యతను కాపాడుకోవాలన్నారు. కావలి నియోజకవర్గంపై ప్రతి ఒక్కరు ప్రేమను పెంచుకోవాలన్నారు. ఇక్కడ పనిచేయడానికి వచ్చే కొత్త అధికారులు కూడా కావలిపై ప్రేమ వుందని చాటుకోవడానికి ముందుగా ఐ లవ్ కావలి ఐకాన్ పాయింట్ వద్ద ఫోటో దిగి వచ్చేలా చూస్తామన్నారు. డాక్టర్ల దగ్గరకు వైద్యానికి వెళ్లేటప్పుడు చూడని కులం ఓట్లు వేసేటప్పుడు చూడడం దుర్మార్గమన్నారు. అందరం భారతీయులమన్నారు. ఐక్యంగా వుందామన్నారు. కావలిని అభివృద్ధి చేసి చూపుతానన్నారు. ఎమ్మెల్యే కావ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌లు జాతీయ జెండాను పట్టుకొని వేలాది మంది విద్యార్థుల నడుమ ఐకాన్ స్పాట్‌కు వచ్చారు. ఓ పెద్ద పండుగ వాతావరణంలా ఆ ప్రాంతం నెలకొనింది. దేశభక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమాలలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్‌చౌదరి, మొగిలి కల్లయ్య, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, టిడిపి బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కండ్లగుంట మధుబాబునాయుడు, పలగాటి శ్రీనివాసులరెడ్డి, బిజెపి నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన కావలి ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్,పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీద రవిచంద్రను, కావ్య కృష్ణారెడ్డిలను ఘనంగా సత్కరించారు.

పోలీసుల అదుపులో మత్తుపదార్థాల బానిసలు నలుగురు

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి పట్టణంలో మత్తుపదార్థాల అమ్మకాలు, వినియోగంపై చోటుచేసుకున్న ఫిర్యాదులను పురస్కరించుకుని కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు మత్తుపదార్థాలకు బానిసలుగా మారిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ బాగోతం మూడు, నాలుగు రోజుల నుంచి కావలి పట్టణంలో నానుతున్నప్పటికీ పోలీసులు మాత్రం గురువారం నాటికి నోరు మెదపడం లేదు. మత్తుపదార్థాలు విక్రయిస్తున్న వారిని చాకచక్యంగా పట్టుకోవాలన్న తలంపుతో కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొండవీటి శ్రీనివాసరావు ఎంతో గోప్యంగా గాలిస్తున్నారు. పోలీసుల అదుపులో వున్న మత్తు పదార్థాల బానిసలుగా మారిన వారి నుంచి వివరాలు సేకరించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. కావలి పట్టణం గంజాయి, మత్తు పదార్థాల బారి నుండి మరి ముఖ్యంగా యువతను రక్షించేందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాటుపడుతున్నారు. ఈ నేపధ్యంలో మత్తు పదార్థాల బానిసలుగా మారిన వారిని ఉపేక్షించ వద్దని పోలీసులకు హెచ్చరికలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంలో ఎవరి వత్తిళ్లకు లొంగాల్సిన అవసరం లేదని కూడా ఎమ్మెల్యే పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతుంది. ఇంజనీరింగ్ విద్యార్థులు, డిగ్రీ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బాగా బానిసలవుతున్నారన్న సమాచారం కావలిని పట్టిపీడుస్తున్న తరుణంలో పోలీసులు ఈ దర్యాప్తును అత్యంత రహస్యంగా సాగిస్తున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే హోదాలో మొదటి సారి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవే యడం చాలా ఆనందంగా వుందన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. సేవ చేస్తూ కావలి అభివృద్ధిలో భాగస్వామ్యులవుదామని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రా వణ్‌కుమార్, డిఇ సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ వైస్ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, 30వ వార్డు టిడిపి నేతలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కావలి వైసిపి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాస ప్రాంగణంలోని వైసిపి కార్యాలయంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి జెండాను ఆవిష్కరించి జెండా వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కుందుర్తి సోదరులు, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), చెన్ను ప్రసాద్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, షేక్ చెన్నయ్య పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోదులను స్మరిస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కలువాయి ఆగష్టు 15 ప్రభాతవార్త : స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన త్యాగధనులను స్మరిస్తు గ్రామంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రవేటు పాఠశాలలు ,కార్యాలయాలలో మువ్వన్నె ల జెండాలతో రెపరెపలాడాయి. ఇందులో భాగంగా మండలం లోని కుల్లూరులో మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం,గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. అదే విధంగా స్దానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ అయ్యప్ప ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించగా ,సచివాలయం,1,2,3 నందు పంచాయితీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పెంచలమ్మ జెండా ఆవిష్కరించారు.ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ పెంచల పుల్లయ్య బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ విద్యార్దులతో గ్రామంలోని అన్ని వీధుల నందు సమరయోధులను స్మరిస్తు భారీ ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు సమరయోధుల వేషదారణలో ప్రజల్ని ఆకట్టుకున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమలో పెంచలకోన ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు టిడిపినాయకులు చల్లా రఘురామిరెడ్డి.మాజీ మండల ఉపాధ్యాక్షులు చల్లా శ్రీనివాసులురెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి,నూటేటి నరసింహులు యాదవ్, శివారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

గాలిలో గెలిచిన సోమిరెడ్డి నా సవాళుకు సిద్ధమా

పొదలకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

2004 నుండి ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేక జరగిన ఎన్నికల్లో గాలిలో గెలిచిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెవుడుతో పాటు పిచ్చి కూడా పట్టిందని అక్రమ సంపాదనే ధ్యేయంగా నిత్యం సోమిరెడ్డి తన తనయుడు సంచులు పట్టుకుని దండకాలు చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. పొదలకూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అక్రమ అవినీతి జరిగింది. ఇక్కడ అక్రమాలు జరిగిందంటూ గగ్గోలు పెడుతున్నారని ఇరిగేషన్ పనుల్లో 250 కోట్లు అవినీతి జరిగిందని పిచ్చిపట్టి మాట్లాడుతున్నారు. అసలు వర్క్ విలువ 250 కోట్లు లేదని మరి ఇది ఎలా సాధ్యమని సోమిరెడ్డిని కాకాణి నిలదీసారు. సోమిరెడ్డి గెలుపొంది రెండు నెలల పూర్తి అయిందని ఆరోపణలు చేస్తున్నాడే కానీ సవాళ్ళు స్వీకరించడం లేదని ఏ విచారణకైనా తాను సిద్ధమని ఇప్పటికే పలుమార్లు నేనే ధైర్యంగా తెలిపానని ఆయన అన్నారు. ఎన్నికల ముందు నుంచి సోమిరెడ్డి ఆరోపణలు చేస్తూ వచ్చాడని, అయితే వాటి మీద విచారణ చేయించే సత్తా సోమిరెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం గెలిచాక రాష్ట్రంలో, జిల్లాలో ఒక పరిస్థితి అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో మరొక పరిస్థితి నెలకొని ఉందని పేర్కొన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు తన జీవితంలో గుర్తుండిపోయే విధంగా ఏదో ఒక అభివృద్ధి చేస్తే బాగుంటుందనే ఆలోచనను సోమిరెడ్డి విస్మరించాడని పేర్కొన్నారు. ఎందరో వీరుల త్యాగఫలంతో మనం స్వేచ్ఛా ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు, ఆగస్ట్15ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గోపవరం వెంకటం మణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, వార్డు కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి , మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు, ఆగస్ట్15ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ కురుబ మధులత జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మెన్ గోపవరపు వెంకటరమణమ్మ, డియస్పీ కార్యాలయం వద్ద డియస్పీ కె.వేణుగోపాల్, జలవనరుల శాఖ కార్యాలయం వద్ద ఇఇ వెంకటేశ్వరరావ్ లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆత్మకూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద జి.సుధీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు అమరవీరులు చేసిన త్యాగాలను వక్తలు ఈసందర్భంగా వివరించారు.

ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి సమీపంలోని గౌరవరం వద్ద ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. జెండా వందనం స్వీకరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్ని ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వైసిపి నేత చెన్ను ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మర్రిపాడు, ఆగస్ట్15ప్రభాతవార్త: మర్రిపాడు మండలం డిసిఎల్లిలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు డిసిపల్లి గ్రామంలో సచివాలయం, ఆర్‌బికె కేంద్రాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను స్థానిక సర్పంచ్ సుప్రజ, సచివాలయ ఇన్‌చార్జ్ నాగార్జున, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుష్మలకు అందజేశారు. డిసిపల్లి జనసేన పార్టీ నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలకు ప్రశంసాపత్రాల బహుకరణ

కోవూరు ఆగసు15ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు నృత్య రూపకాలను అత్యంత ఘనంగా పోటీలు పడి చేపట్టారు. ఈ సందర్భంగా నృత్య రూపకాలను ప్రదర్శించిన విద్యార్థులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అభినందించి వారికి మెమెంటోలను పంపిణీ చేశారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి ప్రతి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా మెమెంటో శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు నిర్మలా నందబాబు, స్వాతి, వెంకటేశ్వర్లుతో పాటు తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అటుకులు.. చిటుకులు మారండి

మనుబోలు, ఆగష్టు 15, ప్రభాతవార్త మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురంలో ఇటీవల ఉన్నతాధికారులు ఓ తమాషా నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ పరిణామం అటుకులు చిటుకులు మారండి .. అనే సామెతను గుర్తుకు తెస్తోంది. స్థానిక కోదండరాంపురంలో బాలుర బాలికల హాస్టల్‌లో వేర్వేరు ప్రదేశాలు ఉన్నాయి. స్నానానికి దగ్గరలో బీసీ బాలుర హాస్టల్ ఉంది. అలాగే హైస్కూల్‌కి ఉత్తరంగా బాలికల హాస్టల్ బాలికలకు అనుకూలంగా ఉంది. గర్ల్స్ హాస్టల్‌లో సుమారు 70 మంది బాలికలు వసతి పొందుతున్నారు. ఇక్కడ ఈ హాస్టల్‌ను 1988 సంవత్సరంలో నిర్మించారు. ఈ హాస్టల్ ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుని పెచ్చెలు బాలికలపై పడుతున్నాయి. వర్షాకాలంలో గదులు ఉరుస్తున్నాయి. సుమారు 7గదులు బాలికలకు పెద్ద సమస్యగా తయారయ్యాయి. కేవలం 4 గదులు మాత్రమే బాలికలు ఉండేందుకు సురక్షితంగా ఉన్నాయి. దీంతో బాలికల తల్లిదండ్రులు,హెచ్ఎం ఇటీవల ఆందోళన చెంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై టీడీపీ నాయకులు నెల్లూరు వెళ్లి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బాలికలకు సౌకర్యవంతమైన భవనం కోసం అన్వేషించారు. అదే సమయంలో బాలుర హాస్టల్లో కేవలం 11 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ హాస్టల్ 20 ఏళ్ల క్రితం ఇక్కడ నిర్మించారు. ఈ హాస్టల్ బాలికలకు సరిపోతుందని నిర్ణయించుకున్నారు. దీంతో వాళ్లకు ఒక ఐడియా వచ్చింది. బాలుర హాస్టల్‌ను బాలికల హాస్టల్‌కు బాలికల హాస్టల్‌ను బాలుర హాస్టల్‌గా మార్చాలని దీంతో సమస్య ప్రస్తుతానికి చక్కబడుతుందని భావించారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అందుకు ఒకే చెబుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు బాలురను బాలికల హాస్టల్‌కు, బాలికలను బాలుర హాస్టల్‌కు తరలించాలని ఉత్తర్వులు ఇచ్చారు. బాలికల హాస్టల్ మరమ్మత్తులు పూర్తి చేసే వరకు బాలికలంతా బాలుర హాస్టళ్లకు మార్చాలని నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రయత్నంలో జులై 27వ తేదీ బాలికల హాస్టల్లో బాలురను, బాలుర హాస్టల్‌లోకి బాలికలను మార్చారు. ప్రస్తుతం బాలికల హాస్టల్ వద్ద రాత్రి పూట తాగుబోతుల బెడద బాలికలను భయపెడుతుంది. రెండు రోజుల క్రితం తాగుబోతు స్కూటర్‌లో వచ్చి హాస్టల్ చుట్టూ రౌండ్ చేశాడని స్వయంగా మెట్రిన్ మహేశ్వరి ఎస్ఐ అజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసింది. ఇదెలా ఉంటే బాలుర హాస్టల్లో ఉంటున్న 11 మంది బాలురు పైన స్లాబ్ చూసి హడలిపోతున్నారు. ఏ రోజు నెత్తిన పడి తలలు పగులుతాయని రాత్రులు బిక్కుబిక్కుమంటూ నిద్రపోతున్నారు. ఈ బాలుర హాస్టల్ వార్డెన్ సుధాకర్ మాట్లాడుతూ ఈ హాస్టల్లో ఉండటం మాకు ఇష్టం లేదని తొందరగా రిపేరు చేస్తే వాళ్లు ఇలా వస్తే మేము అలా వెళ్లిపోతామని చెబుతున్నారు. మొత్తానికి ఈ నిర్ణయంతో జంబలకడిపంబ సినిమాను గుర్తు చేస్తోంది.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

వరికుంటపాడు,ఆగస్ట్15,ప్రభాతవార్త:తాను చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతల సేవలు అభినందనీయమని పెద్దిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అరవ మహేష్, టిడిపి నాయకులు నాదేండ్ల రాజేంద్ర అన్నారు.గురువారం స్తానిక ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చలపతి, ఎస్ఎంసి చైర్మన్ నాగం చినరసూల్ ఆధ్వర్యంలో ఘనంగ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.గ్రామంలోచిన్నారులు జెండాలు చేబూని నిర్వహించిన ర్యాలి ఆకట్టుకుంది.అనంతరం గత ఏడాడి పదవతరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపినవారికి నగదు బహుమతి షీల్డ్‌లను అందజేశారు.అలాగే దాతల సహకారంతో నిర్మించిన బోజనశాలను రిబ్బన్ కటిచేసి ప్రారంబించారు.ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో దాతలు గుప్పా వెంకటసుబ్బారావు,గుబ్బా ప్రభాకర్,సత్తార్,సుబ్బారావు.ఉపాధ్యాయులు సిస్సార్ అహమద్,రావెళ్ళ నాగార్జున,విద్యార్దిని విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

వివాదమైన కమ్యునిటీహాలు తలుపులు పగులగొట్టడం

జలదంకి, ఆగస్ట్15, ప్రభాతవార్తజలదంకి మండలం తిమ్మసముద్రంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున అనుమతి లేకుండ కమ్యునిటి హాలు తలుపులు పగులగొట్టడం వివాదానికి దారితీసింది.అదికారపార్టీ నేతలు గ్రామ నడిబొడ్డున వున్న హాలు తలుపులు అందరు చూస్తుండగానే పగులగొట్టి లోనికి ప్రవేశించడం మంచిపద్దతి కాదని సర్పం చ్ రావి ప్రసాద్ తప్పుపట్టారు.తెలుగుదేశంపార్టీ నాయకులు అదికారం వుందికదా అని చట్టాన్ని వారి చేతుల లోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పైగ పసుపు కుర్చీలు వేసి పార్టీ కార్యలయంగ వాడుకోవడం ఏమిటని అన్నారు.ఈవిషయాన్ని పైఅదికారుల దృష్టికి తీసుకుపోతున్నట్లు సర్పంచ్ తెలిపాడు.ఇది ఆరోగ్యకర పరిణామం కాదని ఆయన హితవు పలికారు.

బిజేపి ఆటో యూనియన్ నాయకులచే జాతియ జెండా అవిష్కరణ

నెల్లూరు,ఆగష్ట15ప్రభాతవార్త,వైద్యం నెల్లూరు నగరంలో భారతీయ జనతా పార్టీ నాయకులచే ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారంజాతియ జెండాను అవిష్కరించారు. విఆర్‌సి సెంటర్,ముత్తుకూరు బస్టాండ్,బిజెపి ఆటో యూనియన్ స్టాండ

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

కావలి రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త 78వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కావలి పట్టణంలోని రామమూర్తిపేటలోని కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కావలి ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ పొదలకూరు కళ్యా ణ్ ఆదేశాల మేరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేల్లపల్లి సురేష్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం సురేష్‌బాబు మా ట్లాడు తూ పొదలకూరు కళ్యాణ్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కావలిలోని బిటెక్, బిఎస్సీ,బికాం చదివిన విద్యార్థులకు ఎస్ఎపిఎఫ్ఐసివో, ఎస్ఎపిఎబిఎపి, డబ్ల్యుఓ ఆర్ఎవై వంటి ఖరీదైన కోర్సులను హైదరాబాద్‌లోని యంఎస్‌కె టెక్నాలజీ వారి సహకారంతో, ఒప్పందంతో ఆన్‌లైన్ వీడియో (స్ట్రీమింగ్) ద్వారా నేర్పించే సదుద్దేశంతో స్కాలర్‌షిప్ సౌకర్యం అందిస్తున్నారన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో తెలియజేస్తామని చెప్పారు. కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మానస, జిల్లా బిసి సెల్ కన్వీనర్ కమలపురి శ్రీనివాసరావు,బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాలఅధ్యక్షులు వెంకట శేశ్వర్లు, సాయిరెడ్డి, రమణయ్య, పట్టణ నాయకులు గురవయ్య, రవీంద్రబాబు తదితర కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

ఓవెల్ పాఠశాలలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కావలి రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి రాజా వీధిలోని ఓవెల్ మినర్వా పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిం చా రు. విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలాన్ని గుర్తు చేసుకుంటూ జాతీ య నాయకుల వేషధారణలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా ఓవెల్ పాఠశాల వ్యవస్థాపకులు వేణు మాట్లాడుతూ మన దేశం స్వేచ్ఛా స్వాతంత్ర్యం పొందడానికి జీవితాలు, ప్రాణాలు దారబోసిన మహా నుభావులందరిని మనం స్మూర్తిగా తీసుకుని వారి త్యాగాల పునాదులపై దేశ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ వేడుకలకు జియం మహదేవ్ హాజరై విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ శివయ్య విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్‌గా మద్దెల శ్రీనివాసులు

కావలి రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త అంబేద్కర్ సేన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా మద్దెల శ్రీని వాసులను ఆలిండియా అంబేద్కర్ సేన నేషనల్ సెక్రటరీ రెడ్డి మల్లిశ్రీనివాస్ నియ మించారు. ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాసులు మాట్లాడారు. సమాజంలో అణిచి వేతకు గురవుతున్న ప్రజల సమస్యలను అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ బాధ్యతలు అప్పజెప్పిన ఆలిండియా అంబేద్కర్ సేన నేషనల్ సెక్రటరీ రెడ్డి మల్లిశ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాధయ్య కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కావలి రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామ పంచాయతీ వడ్డిపాళెంకు చెందిన వైసిపి నాయకులు వల్లెపు రాధయ్య ఇటీవల మృతి చెందడంతో గురువారం కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాధయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసి అండగా వుంటానని తెలిపారు. రుద్రకోట వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి వెంకారెడ్డి, మాల కొండారెడ్డి, దేవళ్ళ బసవయ్య, విజయ్, జరుగుమల్లి కొండయ్య, పట్టణ నాయకులు నెల్లూరు వెంకటేశ్వ ర్లరెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కలికి ప్రభాకర్‌రెడ్డి, రావులకొల్లు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా పంద్రాగస్తు వేడుకలు

మనుబోలు, ఆగస్టు 15, ప్రభాతవార్త మను బోలు మండలంలో గురువారం పంద్రాగస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. 78వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురష్కరించుకుని మండల ప్రజాపరిషత్, మండల రెవెన్యూ, పోలీసు స్టేషన్, జూనియర్ కాలేజీ, హై స్కూల్స్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాం శాల, వెలుగు కార్యాలయంలో జాతీయ జెం డాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాల యం వద్ద తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గుండాల పజ్రమ్మ జాతీయ జెండాను ఎగురవేసి భారతదేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన అమరవీరులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ 78సంవత్సరాల క్రితం భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరులను అందరూ గుర్తు పెట్టుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గండవరపు వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ ప్రసాద్, ఎంపీటీసీలు దువ్వూరు రాజేశ్వరి, తాటిపర్తి రాగయ్య, ఎంఈఓ ఇన్‌ఛార్జీ జోగి ఆదిశేషయ్య, సూపరింటెండెంట్ రవికుమార్‌రెడ్డి, వైకా పా నాయకులు దువ్వూరు సుధాకర్‌రెడ్డి, చల్లా నవకోటి, ఏడబ్ల్యూహెచ్ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీసు స్టేషన్‌లో ఎస్సై అజయ్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు చాకెట్లు పంచారు. ఈ సందర్భంగా మీడియానుద్దేశించి ఆగష్టు 15 ప్రాధాన్యతను వివరించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరికుంటపాడు,ఆగస్ట్15,ప్రభాతవార్తః మండలంలో స్వా తంత్ర్యదినోత్స వ వేడుకలను గురువారం ఘనంగ నిర్వహిం చారు.పెద్దిరెడ్డిపల్లి సచివాలయంలో సర్పంచ్ అరవ మహేష్ జా తాయ పతాకాన్ని ఆవిష్క రించారు.తోటలచెరువుపల్లి సచివా లయంలో సర్పంచ్ పేర్నంపాటి పెదమౌలాలి జాతీయ పతా కాన్ని ఎగురవేశారు.పామూరుపల్లి పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ తెల్లగొర్ల సుశీల జాతీయపతాకాన్ని ఆవిష్కరిం చా రు.వరికుంటపాడు సచివాలయంలో సర్పంచ్ కొండపోగు దిలీప కుమార్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు.టి కొండారెడ్డిపల్లి పం చాయతి కార్యాలయంలోసర్పంచ్ ఏనుగు వెంకటేశ్వరరెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.తహసి ల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సే న్,వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎఒ రవికుమార్,ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ షేక్ సావుద్దీన్,పోలీస్ స్టేషన్‌లోఎస్ఐ తిరుపతయ్య,ఎంపిడిఒ కార్యాలంలో ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.అన్నిప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో జాతీయ పతాకం రెపరెపలాడింది.

ఘనంగా పంద్రాగస్తు వేడుకలు

కోవూరు , ఆగస్టు 15 ప్రభాతవార్త కోవూరు మండలంలో మంగళవారం 78వ స్వా తంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించు కొ న్నారు. తహసీల్థారు కార్యాలయంలో తహ సీల్దార్ నిర్మలానందబాబా జెండాను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహానీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. సర్కిల్ కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈ గౌతమ్, ఆర్‌డబ్లూఎస్ కార్యాలయంలో డీఈ లీలాప్రకాష్ ,వ్యవసాయాశాఖ కార్యాలయంలో ఏడీ సుజాత, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ జి. ప్రసాద్, సెబ్ కార్యాలయంలో సీఐ ప్రసాద్‌రెడ్డి, కోవూరులోని సామాజిర ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతిగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి. పార్వతి మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని గుండెల్లో పెట్టుకోవాలి

సైదాపురం, ఆగష్టు 15, ప్రభాతవార్త దేశభక్తిని ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకుని అవసరమైనప్పుడు దేశం కోసం త్యాగం చేయాలని తహశీల్దార్ టి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానీయులు ప్రాణత్యాగం చేశారని, వారు తెచ్చిన స్వాతంత్ర్యంతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. నేటి తరం యువత దేశభక్తిని గుండెల్లో కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్‌కుమార్, ఆర్ఐ నారాయణ, వీఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త స్వాతంత్ర్య దినోత్స వం పురస్కరించుకొని నారాయణపురంలో డాక్టర్ చీద రాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినో త్సవ వేడుకలు నిర్వహించారు. మువ్వన్నెల జెం డాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణి చేశారు. స్వాతంత్ర సమరయోదుల త్యాగం గురించి ఆయనవి ద్యా ర్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కమిటి సభ్యులు గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేశారు.ప్రతిభా పోటీలలో గెలుపొందిన వారికి కమిటి చైర్మన్ మోర్ల గోవర్ధన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు,అతిథులందరు పాల్గోని కార్యక్రమాన్ని పండుగ వాతవారణంలో నిర్వహించారు.

బుచ్చిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను బుచ్చిరెడ్డిపాళెం పిఆర్ ప్రా జక్టు సబ్‌డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిఇఇ కె.సుధాకర్‌రెడ్డి మువ్వన్నెల జెం డాను ఎగుర వేశారు. ఈ సంద ర్భంగా స్వాతంత్ర సమరయోధు లను మననం చేసుకున్నారు. నేటి యువత స్వాతంత్ర్య సమరయో ధులను ఆదర్శంగా తీసుకొని దేశభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో ఎఇఇ డిసిహెచ్ మల్లికార్జునరావు, బి. ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నరసింహారావు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణి చేశారు. అలాగే తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. స్వాతంత్ర్య సమరయోధులను ఒక్కసారి మననం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెయిన్‌బో స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త బు చ్చిరెడ్డిపాళెం పట్టణంలోని రెయిన్‌బో స్కూల్‌లో 78 వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కరస్పాడెంట్ చిట్టిబాబు ఆధ్వ ర్యంలో ఈవేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అగ్రికల్చర్ మార్కె టింగ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ గేడ్ సెక్రటరీ కుమార్‌రెడ్డి పాల్గోన్నారు. స్వాతంత్ర సమరయోదుల త్యాగల గురించి వివరించారు.ఈ సంద ర్భంగా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషదారణ అలరించారు. అలాగే సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా డైరక్టర్ చిట్టిబాబు మాట్లాడుతు స్వాతంత్ర్య దినోత్సవం గురించి విద్యార్థులకు పూర్తి స్థాయిలో తెలియజేయాల్సిన బాద్యత గురువులపైన ఉందని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాల కారణంగా మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు. దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, బోధనేతర సిబ్బంది పాల్గోన్నారు.

ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రావూరు,ఆగష్ట15ప్రభాతవార్త బారతదేశ 78వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలను గురువారం రావూరు మం డలంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగంగా రావూరు రెవెన్యూ కార్యాలయంలో తహశిల్దార్ యం. శ్యా మసుందర్ రాజు జాతియ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. యం పీడీఓ కార్యలయంలో మండల ఆధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్నతెలుగుదేశం పార్టీ మండల ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, నాయకు లునల్లవల్ల వెంకటరమణారెడ్డిలతో కలసి ఈ కార్యక్రమం లో పాల్గోని జాతియ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. రావూరు సర్కిల్ కార్యలయంలోసిఐ విజయ కృష్ణ,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాల్యాద్రీ, ఆర్‌టిసీ డిపోలో డియం అనీల్ కుమార్,వెలుగు కార్యల యంలోఇన్‌చార్జ్ ఏపియం మాధవి, ఐసిడిఎస్ కార్యలయంలో సిడిపిఒ,ఆగ్నిమాపక శాఖ కార్యలయంలో స్టేషన్ ఫైర్ అధికారి, తదితరులు జాతియ జెండాను ఎగురవేశారు.ఆర్టిసీ డిపోలో డియం అనీల్ కుమార్ జాతియ జెండానుఎగురవేసి జెండాకు వందనం సమర్పించారు.మండల విద్యాశాఖాధికారి కార్యలయంలో యంఇఒ జి.శ్రీనివాసులు,షెక్ జిలానీలు జాతియ జెండాను ఎగురవేశారు. యంపీడీఒ,రెవెన్యూ కార్యలయాల వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవవేడు కలలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పచ్చిగళ్ల రత్నం,డివ్యూటీ తహశిల్దార్ సునీల్, సురే ఖ,ఆర్ఐ సతీష్,మండల కార్యలయం సీనియర్,జూనియర్ సహాయకులు పిల్లకదుపు చంద్రశే ఖర్,ఉదయిని,ఇరిగేషన్ ఎఇ సర్దార్ తదితరులున్నారు.

ఎందరో త్యాగ జీవుల పోరాట పలితమే నేటి మన స్వాతంత్రం

రావూరు,ఆగష్ట15ప్రభాతవార్త ఎందరో త్యాగ జీవుల పోరట పలితమే నేడు మనకు వున్న స్వాతంత్రం అని రావూరులోని చెన్ను రామచంద్రారెడ్డి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమి టీ చైర్మన్ చింతగుంట సుప్రజ అన్నారు. గురువారం78వ స్వాతంత్రదినోత్స వంసందర్భంగా ఆమె పాఠశాలలో జాతియ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటీషు వారినుండి మనకు స్వాతంత్రాన్ని సంపాదించేందుకు అనేక మంది స్వాతంత్ర సమరయోధులు పోరాటం చేసి ప్రాణాలుఅర్పించారన్నారు.ప్రతి విద్యార్థి దేశం పట్ల గౌరవం,అభిమానం కలిగి వుండాలని కోరారు. ప్రతి విదార్థి కష్టపడిచదివి ఉన్నత శిఖరాలకు చేరుకోని దేశానికి తమ వంతుగా సేవ చేయాలన్నారు. పలువురుఉపాధ్యాయులు,విదార్థులు వున్నారు.

నరసింహులురెడ్డి సేవలు ఆదర్శనీయం

కోవూరు ఆగసు15ప్రభాతవార్త : విద్యాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను ప్రోత్సహిస్తున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహా లురెడ్డి సేవలు ఆదర్శనీయమని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యుడు పీఏ షరీఫ్ పేర్కొన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఇటీవల 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు 10 వేలు చొప్పున 30 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో చదు వే కీలకమని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధి రోహించాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఇప్పటికే నరసింహులురెడ్డి పాఠశాలలో ఫ్లోరింగ్‌కు 30 వేలు అందజేయడం విశేషం. ఈ సంవ త్సరం పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన కె. సందీప్, ఎస్‌కే ఎండీ సిద్ధిక్, ఎన్. సాయిబాబు, ఎస్‌కే షరీఫ్ ఈ నగదు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో నరసింహులురెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

గీతాంజలిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

కోవూరు ఆగసు15ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ద్వారా లభించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షిం చుకోవాల్సిన భాద్యత యువతపై ఉందన్నారు. కుల మత ప్రాంతీయ భాష విభేదాలకు అతీతంగా యువత దేశాన్ని అగ్రపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపత్, అగ్నివీర్ వంటి పథకాలు యువతీ యువకులలో జాతీయ స్ఫూర్తిని , దేశభక్తిని పెం పొందిస్తాయన్నారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్‌కుమార్, విభా గాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రావూరు, ఆగస్టు 15ప్రభాతవార్త భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం రావూరు మం డలంలో ఘ నంగా నిర్వహించారు.ఇందులో బాగంగా సిద్దవరం మెయిన్ పాఠశాలలో పాఠశాల కమిటీ ఛైర్మన్ జె.అనిత జాతియ జెండా ను ఎగురవేసిస్వాతంత్ర దినోత్సవ ప్రాము ఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంచలయ్య,టిడిపి నాయకులు మూ రంరెడ్డి మధుసూధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కయ్యూరు మురళీమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి,ప్రధానో పాధ్యాయురాలు షకీలా,ఉపాధ్యాయుడు గౌస్‌మోహిద్దీన్ వున్నారు. వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ ప్రమీలా రాజకుమారి జాతియ జెండాను ఎగురవేశారు.

పెంచలకోన దేవస్థానంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో దేవస్థాన కార్యలయం ఆవరణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారికార్యలయం వద్ద ఆలయ ఉప కమీషనర్ కె.విజయ సాగర్ బాబు జాతియ జెండాను ఎగురవేశారు. అనంతరంస్వాతంత్ర దినోత్సవ ఘనతను తెలియ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామలు,దేవస్థానం సిబ్బంది వున్నారు.

జనసేన నేషనల్ మీడియ కన్వినర్ అజయ్‌తో జల్లెల్ల రాజేష్

రావూరు, ఆగస్టు 15ప్రభాతవార్త జనసేన పార్టీ నేషనల్ మీడియా కన్వినర్ వేముల పాటి అజయ్ కుమార్‌తో రావూరు మం డల జనసేన నాయకుడు జల్లెల్ల రాజేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 78వ జాతియ స్వాతంత్ర దినోత్సవ వేడు కలలోపాల్గోనేందుకు గురువారం నెల్లూరుకు వచ్చిన అజయ్ కుమార్‌ను ఆయన జిల్లా పార్టీ కార్యలయంలో కలసిశాలువా కప్పి సత్క రించారు.మండలంలో జనసేన పార్టీ సభ్యత్వాలు,ఇతర రాజకీయ అంశాలపై ఆయనతో చర్చించా రు.రాజేష్‌తో పాటు అజయ్ కుమార్‌ను జనసేన వీర మహిళ కోండాపురం కస్తూరి కలుసుకోని మండలంలో జనసేన నాయకులకు,తెలుగుదేశం పార్టీ నాయకులు,అధికారులు ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని కోరారు.

గ్రామ సచివాలయాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రావూరు,ఆగష్ట15ప్రభాతవార్త భారతదేశ స్వాతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకోని మండలంలోని 18 గ్రామ సచివాలయాలో మన మువ్వన్నెల జాతియ జెండా రెపరెపలాడింది. మండల కేంద్రమైన రావూరు పంచాయితీలోని మూడు సచివాలయాలోసర్పంచ్ భూపతి జయమ్మ, కార్యదర్శి శ్రీనివాసులుతో కలసి జాతియ జెండాను ఎగు రవేశారు. మండలంలోనిఅన్ని పంచాయితీ సచివాయలలో ఆయా గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు,కార్యదర్శులతో కలసి జాతియ జెం డానుఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గోన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రీ పంపిణీ

రావూరు,ఆగష్ట15ప్రభాతవార్త మండలంలోని బోజ్జనపల్లి పంచాయితీలోని వీరాయపాళెం గ్రా మంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోగురు వారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామగ్రీ మండల టిడిపిఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ గంపాల రత్న మ్మతో కలసి పంపిణీ చేశారు.అంతకు ముందు పాఠశాల ఛైర్మన్ రత్నమ్మ జాతియ జెండాను ఎగురవేసి జెం డాకు వందనం సమర్పించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశం పట్ల భక్తి భావాలు పెంపొందించుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేతా శ్రీనివాసుల రెడ్డి,గుండుబోయిన పెద్ద అంకయ్య,ఆవుల రమేష్,గంపల పుల్లయ్య, ఎల్లంపల్లి నాగేశ్వర రావు, తాటిబోయిన చంద్ర, శేషం రమణయ్య, ఎల్లంపల్లి చిన అంకయ్య,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

మహనీయుల త్యాగాలను నేటి తరం గుర్తించాలి

సైదాపురం, ఆగష్ట 15, ప్రభాతవార్త భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని నేటి తరం యువత గుర్తించి వారి అడుగు జాడల్లో నడవాలని సైదా పురం ఎస్సై విజయ్‌కుమార్ సూచిం చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో గురువారం మువ్వ న్నెల జాతీయ జెండాను విద్యార్థులతో కలిసి ఆయన ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రజలందరూ దేశభక్తిని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రస్తుతం యువత పెడదారిన పడకుండా స్వాతంత్ర్య సమరయో ధులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సైదాపురం, ఆగష్ట 15, ప్రభాతవార్త సైదాపురం మండలంలోని ప్రజా పరి షత్ కార్యాలయం, పోలీసు స్టేషన్, మండల సమైఖ్య కార్యాలయం, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం, సొసైటీ, గ్రామ సచివాలయంలో 78వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు గురువారం అధికారు లు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వ హించారు. ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పలుగోటి పెంచ లమ్మ, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమా ర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ఏపీ

మువ్వన్నెల జెండాను ఎగురవేసిన ఆనం

నంగం ఆగష్టు 15 ప్రభాతవార్త : సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో 78 వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి వివరించారు.అలాంటి మహానీయుల్ని నేటి తరం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వినోద్, చంద్ర,పంచాయితీ కార్యదర్శి ఉదయ్, సచివాలయ సిబ్బంది, శివశంకర్‌రెడ్డి, మహేంద్ర, రమా,స్వరూప,ఆరిప్, ఎస్ఎంసి కమిటి చైర్మన్ మహేశ్వరీ, ఎంపిపి స్కూల్ సిబ్బంది, హెచ్,ఎం రోజా రమణి, అంగన్‌వాడీ సిబ్బంది, సుగుణమ్మ, ఉమామహేశ్వరీ, వాలింటర్లు, ప్రదీప్, శరవణ, కళ్యాణ్, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న బుచ్చి కమీషనర్

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కమీషనర్ రమణబాబు 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారం అవార్డు అందుకున్నారు.మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఒ..ఆనంద్ చేతులు మీదుగా ఆయన ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆయత గతంలో కూడా అనేక పురస్కారాలు అందుకొని ఉన్నతాధికారుల మన్ననలు పొంది ఉన్నారు. బుచ్చి రెడ్డిపాళెంకి వచ్చి కొద్ది సమయంలోనే ఎంతో సమర్థవంతంగా పనిచేసి ఆయన ఉన్నతాధికారులు మన్ననలు పొందారు. వెంకటరమణబాబు పురస్కారం అందుకోవడం పట్ల పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, పలువురు ఆయనను అభినందించారు.

పైలాన్ కూల్చివేతకు గురైన చోటునే జాతీయభావం !

స్ఫూర్తి నింపు నిర్మాణాలకు కావ్య శ్రీకారం చుట్టడం అభినందనీయం !!

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త : కావలి పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన అమృత పథకం పైలాన్ స్థూపం కూల్చివేతకు గురైన చోటే జాతీయభావాన్ని చాటిచెబుతూ స్ఫూర్తి నింపే నిర్మాణాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) శ్రీకారం చుట్టడం ఎంతైనా అభినందనీయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్వీయ నిధులతో వంద అడుగుల జాతీయ జెండా ఐకానిక్ కార్యక్రమానికి బీద రవిచంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయ జెండాను వేలాది మంది విద్యార్థుల కేరింతల మధ్య బీద రవిచంద్ర యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి పట్టణ ట్రంకురోడ్డుపై ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కావలిలో కనివిని ఎరుగని రీతిలో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలోనే ఒక తలమానికంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చే వంద అడుగుల జాతీయ జెండా, ఐ లవ్ యు కావలి సెల్ఫీ పాయింట్ అద్భుతంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు రూపొందించిన ఈ బృహత్తర కార్యక్రమం కావలి చరిత్రలోనే శాశ్వతంగా నిలిచిపోతుందని ప్రశంసించారు. 1915 నుండి 1946 వరకు జాతిపిత మహాత్మా గాంధీ కావలి, అల్లూరు, బిట్రగుంటలో అడుగుపెట్టిన చారిత్రక గడ్డ ఈ ప్రాంతమన్నారు. అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన చారిత్రక నేల కావలి అన్నారు. దేశ స్థాయిలో విద్యారంగం ప్రస్తావన వచ్చినప్పుడు వినిపించే పేరు కావలి అన్నారు. ఇక్కడి విద్యాసంస్థల ప్రస్తావన వచ్చినప్పుడు తొలిగా గుర్తుకు వచ్చే సంస్థ విశ్వోదయ విద్యాసంస్థలు అన్నారు. కావలి నియోజకవర్గ శాసనసభ్యులుగా గతంలో పనిచేసిన ఏ ఒక్కరికి సాధ్యం కాని ఘనత నేడు కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డికే దక్కిందన్నారు. ఐ లవ్ కావలి పేరుతో సెల్ఫీ ఐకానిక్ పాయింట్.ఐ లవ్ కావలి పేరుతో సెల్ఫీ ఐకానిక్ పాయింట్‌ను అన్న క్యాంటిన్‌కు ఎదురుగా ఎమ్మెల్యే కావ్య ఏర్పాటు చేయడం అభినందనీయమని బీద రవిచంద్ర తెలిపారు. కావలికి ప్రాతినిధ్యం వహించిన మహనీయుల, కావలి ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన గొప్ప వ్యక్తుల చిత్రాలతో రూపొందించిన ఐకానిక్ వేదిక భావితరాలకు స్మరణీయమన్నారు. దేశ స్వాతంత్రానికి శ్రమించిన సమరయోధులు, జాతి నిర్మాణం కోసం పరితపించిన మహనీయులు, కావలి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యుల చిత్రాలతో (బత్తిన రామకృష్ణారెడ్డి మొదలుకొని నేటి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వరకు) నిండిన ఈ వేదిక స్వాతంత్ర స్ఫూర్తి నింపుతుందన్నారు. స్వాతంత్ర చరిత్ర పాఠ్య పుస్తకాలలో చదువుకోవడమే గాక భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత అవసరం వుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు భావించి కావలిలో వంద అడుగుల జాతీయ జెండా ఐకానిక్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు.సినీ రంగంలో ప్రతినాయకుడుగా మన్ననలు పొందిన రాజనాల మొదలుకొని రామచంద్రారెడ్డి వరకు అందరి చిత్రాలను ఈ ఐకానిక్ స్పాట్‌లో ఏర్పాటు చేసిన కావ్య కుటుంబ సభ్యుల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం శాసనసభ్యులుగా తపన పడుతున్న తండ్రి కావ్య ఆశయ సాధనకు వారి పిల్లలు తోడ్పాటు నందించడం ఐకానిక్ స్పాట్‌ను నిర్మించడం ప్రశంసనీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం శ్రమించిన సమరయోధుల్ని చిత్రాల రూపంలో గుర్తు చేస్తున్న ఎమ్మెల్యే కావ్య కూతురు సంహితారెడ్డి, అల్లుడు బినీత్‌రెడ్డిలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఐదేళ్ల క్రితం ఇదే ప్రాంతంలో కూల్చివేతలతో వైసిపి పాలన మొదలైందన్నారు. పైలాన్ కూల్చిన చోటే నేడు జాతి నిర్మాణం, స్వాతంత్ర పోరాటాలు గుర్తు చేస్తూ జాతీయ భావం పెంపొందించేందుకు తలపెట్టిన బృహత్తర కార్యక్రమం కావ్యతో మొదలైందన్నారు. స్వాతంత్ర స్ఫూర్తి పెంపొందించే ఇటువంటి గొప్ప కార్యక్రమాలు రాష్ట్రమంతటా తలపెట్టేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. భగవంతుని ఆశీస్సులు, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సహకారంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నేతృత్వంతో రానున్న నాలుగేళ్లలో కావలి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, బిజెపి నేతలు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, టిడిపి నేతలు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్‌చౌదరి, పోట్లూరు శ్రీనివాసులు, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, పోతుగంటి అలేఖ్య, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితర ఎన్డీఎ కూటమి నేతలు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండాను ఎగుర వేసిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాలయంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.అనంతరం ఆమె మాట్లాడుతు స్వాతంత్ర సమయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు మననం చేసుకోవాలని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి తరం దేశాభ్యున్నతికి పాటుపడాలని చెప్పారు. కమీషనర్ రమణబాబు 78 వ స్వాతంత్ర దినోత్స వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ అందె ప్రత్యూషా స్వాతంత్ర దినోత్సవం గురించి, స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి, నేటి యువతకు మార్గదర్శకంగా చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,రాచూరు సత్యనారాయణ, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కో ఆప్షన్ మెంబర్ ఇర్షాద్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, బిట్రగుంట ప్రమీలమ్మ, మున్సిఫల్ సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న విజయన్

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రకటించిన అవార్డులలో భాగంగా ఈ రోజు తిరుపతిలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.సంతోష్ రావు గారి చేతుల మీదగా నెల్లూరు జిల్లా బెస్ట్ సర్కిల్ అవార్డును అందుకున్న జిల్లా సైపరింటెండెంట్ ఇంజనీరి శ్రీ వి.విజయన్ గారు బెస్ట్ డివిజన్ గా కావలి నుండి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బెనర్జీ గారు,అతితక్కువ 11 కె.వి ఫీడర్ అంతరాయలలో నెల్లూరు రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఏ.సోమశేఖర్ రెడ్డి గారు,డెవలప్మెంట్ ఛార్జెస్ బుకింగ్ లో నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎం.శ్రీధర్ గారు,అతి తక్కువ ట్రాన్స్ఫార్మర్స్ ఫెయిల్యూర్సులో ఓజిలి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ అనిల్ గారు.విజిలెన్స్ విభాగపు డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీ వెంకటరామ రెడ్డి గారు అవార్డ్స్ అందుకున్నారు.

మహనీయుల త్యాగఫలం నేటి స్వాతంత్రం

నెల్లూరు,ఆగస్టు15 ప్రభాతవార్త-విద్య : అలనాడు ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమే నేడుమనం అనుభవిస్తున్న స్వాతంత్రమని అనువంటి మహనీయులను స్మరించు కోవాల్సిన ఆవస్యకత అందరిపై ఉందని ఆర్య వైశ్యబులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొణగళ్ల శోభన్‌బాబు పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక రంగనాయకులపేటలోని అసోసియేషన్ కళ్యాణమండపంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి భారతీయుడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కుల,మత,ప్రాంతాల కతీతంగా దేశ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం మిఠాయిలను పంచుకుని వారి ఆనందాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆరవేటి వెంకట ఫణీంద్ర కుమార్, భోగనాధం సుబ్రమణ్యం, తిరువీధి కిషోర్‌కుమార్, చందోలు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెనెక్స్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లూరు,ఆగస్టు15 ప్రభాతవార్త-విద్య : నగరంలోని స్థానిక జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర దినత్సోవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అనీల్‌కుమార్, ఏసురత్నం, పిజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌తజ, అకడమిక్ ప్రిన్సిపాల్ ఉదయ్‌లు జాతీయ పతకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని గావించారు. అనంతరం విద్యార్థులకు జెండా పండుగ విశిష్టతను వివరించారు. అలాగే విద్యాసంస్థల డైరెక్టర్స్ వెంగళ్‌రెడ్డి, కొండల్‌రావులు విద్యార్థులకు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, క్రిష్ణకిషోర్‌రెడ్డి , అధ్యాపకలు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వసాయిలో అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లూరు,ఆగస్టు15 ప్రభాతవార్త-విద్య : నగరంలోని స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాలలు,విశ్వసాయి డాక్టర్ ఎస్ఆర్‌కే పాఠశాలల్లో 78వ స్వాతంత్ర దినత్సోవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతు 1947 ఆగస్టు 15 నుండి ప్రతిఏటా దేశం మెత్తం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు వారి ఇంటినే కాకుండా ఊరు,రాష్ట్రం, దేశం ల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. మహనీయుల త్యాగలను అందరూ గుర్తుంచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైస్‌చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడుతు నేటి బాలలే రేపటి పౌరులని, అనేకమంది మహనీయుల త్యాగఫలమే నేడు అనుభవిస్తున్న సేచ్చా వాయువులన్నారు. యువత క్రమశిక్షణతో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ రుక్మిణి, ప్రిన్సిపాల్స్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోవూరు మండలానికి 78 స్వాతంత్ర్య అవార్డులు



కోవూరు ఆగసు15ప్రభాతవార్త : కోవూరు మండలానికి సంబంధించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు 8 మంది అవార్డులు స్వీకరించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి డాక్టర్ వసంతరాయలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్ కె. కిషోర్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ సీహెవ్ వెంకటలక్ష్మమ్మ, కోవూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో పనిచేస్తున్న కామాటి కె. మణెయ్య, సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, కోవూరు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన కానిస్టేబుళ్లు కె. శ్రీనివాసులు, పి. సతీష్, పి. సునీల్‌కుమార్‌లు ప్రశంసాపత్రాలను స్వీకరించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ధ్యేయం

కోవూరు, ఆగసు15ప్రభాతవార్త : ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారిగా అఖండ మెజార్టీతో తమను గెలిపించిన ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన ధ్యేయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడులోని వీపీఆర్ అతిథి గృహంలో గురువారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా 40 మంది విభిన్న ప్రతిభావంతులకు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కటి రూ. 40 వేలు విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిల్‌ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ దంపతులు పర్యటిస్తున్న సమయంలో అనేక గ్రామాల్లో వికలాంగులు తమకు బ్యాటరీ ట్రైసైకిళ్లు కావాలని అభ్యర్థించారు. ఈ మేరకు అటువంటి వారి వివరాలను సేకరించి 40 మందికి ఈ ట్రైసైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తాము ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికే తప్ప దోచుకోవడానికి కాదన్నారు. గత ఎన్నికల ప్రచారంలో ఒక నాయకుడు వీపీఆర్ ఇంటికి వెళ్లాలంటే నాలుగు గేట్లు దాటి వెళ్లాలని ప్రచారం చేశారని, అది పూర్తిగా విరుద్ధం అన్నారు. తమ ఇంటికి ఎప్పుడైనా.. ఏ సమయంలోనైనా, ఎవరైనా రావచ్చని ఈ సందర్భంగా ఆయన హర్షధ్వానాల నడుమ పేర్కొన్నారుజిల్లాలో ఇంతవరకు వీపిఆర్ పౌండేషన్ ద్వారా గతంలో ఎన్నో ట్రైసైకిళ్లు ఆందజేయడం జరిగిందని,తమ పార్లమెంట్‌పరిధిలో మరో 700 ట్రైసైకిళ్లు కావాలని తమ పరిశీలనలో వెల్లడైందని త్వరలో వాటిని విడతల వారిగా పంపిణీచేసేలా చర్యలు తీసుకుంటామన్ని అన్నారు.40 సంవత్సరాలఅనుభవం వున్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రిఎప్పుడు డిల్లీ పర్యటనకు వెల్లినా రాష్ట్ర అభివృద్ధికే తపన పడుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో 100 అన్నా క్యాంటిన్‌లఏర్పాటకు శ్రీకారం చుట్టడం మంచి పరిణామమన్నారు. .కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ తాము ప్రత్యక్ష రాజకీయాలకు రాకమునుపే జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి, వివాద రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన కర్తవ్యం అన్నారు.సెప్టంబరు మొదటి వారంలో కోవూరు నియోజకవర్గంలోక్యాన్సర్‌కు సంబంధించి మహిళల కోరకు ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించినపింక్ బస్సు తిరుపతిలో వుందని దానిని అక్కడి నుండి నెల్లూరుకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, వేమారెడ్డి బాలకృష్ణారెడ్డి, వేమారెడ్డి హరికృష్ణారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ నేతలు ఇంతా మల్లారెడ్డి, వీరేంద్రనాయుడు, చెముకుల శ్రీనివాసులు, బత్తల హరికృష్ణ, అమరేంద్రరెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పి. మధుసూదన్‌రావు, బీజేపీ నాయకులు ఇంద్ల రాఘవేంద్ర, పి. సుబ్బారావు, చక్రవర్తి, జనసేన నేతలు గుడి హరిరెడ్డి, మున్వర్ బాషా, అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న భారీ జెండా

కోవూరు ఆగసు15ప్రభాతవార్త : కోవూరులో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 200 మీటర్ల భారీ జెండాతో విద్యార్థులు కోవూరు పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు వివిధ పార్టీల నాయకులతో పాటు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

మొదటి పేజీ తరువాయి : పొదుపు మహిళలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన క్రింద ఒక లక్ష 9 వేల 141 పాలసీలు, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన క్రింద ఒక లక్ష 36 చేయించడమైందన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 7 అన్న క్యాంటీన్లను పున: నిర్మించడం జరిగిందన్నారు. అదే విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మార్గదర్శకాలతో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ, స్వచ్ఛ సురక్ష, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంను అమలుపర్చుటకు ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని, నగర పాలక సంస్థ వాహనాల ద్వారా ఇంటింటికి తిరిగి,

వేరుచేసిన చేసిన చెత్తను సేకరించడం జరుగుతుందన్నా అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా గట్టి ప్రణాళికలతో యాంటీ లార్వికల్ కెమికల్స్ పిచికారి చేస్తూ , నీరు నిల్వ వున్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయుమూ, ఫాగింగ్ ప్రక్రియను చేపడుతూ నగరంను పరిశ్రభమైన సుందర నగరంగా ఉంచుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా 465 కోట్ల 60 లక్షల రూపాయిలతో మన బడి మన బాధ్యత ఫేజ్ 2 కార్యక్రమం ద్వారా జిల్లాలోని 1356 పాఠశాలలు, అంగన్‌వాడీలకు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 2579 పాఠశాలల్లో ఒక లక్ష 66 వేల 625 మంది విద్యార్థులకు 24 కోట్ల 97 లక్షల రూపాయిలతో దొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని అమలు

చేస్తున్నామన్నారు. జిల్లాలో గత మార్చి 2024 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 88.17 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే నిరుపేదవిద్యార్థులకు జిల్లాలో 1472 పాఠశాలల్లో 35 కోట్ల రూపాయిలతో 2952 ఐఎఫ్‌పిలు, 2 కోట్ల 14 లక్షల రూపాయిలు 428 స్మార్ట్ టివిలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించబడినవన్నారు. జిల్లాలో బాలిక విద్యను ప్రోత్సహించేందుకు 12 కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా సంవత్సరం 1800 మంది బడిఈడు పిల్లల్ని వారి వస్సుకు తగిన తరగతులలో నేరుగా పాఠశాలలోకి చేర్చామన్నారు. అదే విధంగా డా. ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా 51 వేల 607 మందికి వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్‌లో శస్త్రచికిత్సలు చేసి, 114 కోట్ల 85 లక్షల రూపాయిలు ఖర్చుచేయడం జరిగిందని, ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకం కింద అర్హులైన మొదటి కాన్పు గర్భిణీ స్త్రీలకు 14716 మందికి, ఒక్కొక్కరికి ఆరు వేల రూపాయిలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలకు 5 కోట్ల 84 లక్షల 8 వేల రూపాయిలు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లా శిశు మరణాలు రేట్లు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. 4629 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు 1 కోటి 9 లక్షల 11 వేల రూపాయిలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసామన్నారు. నెల్లూరు సామాజిక అటవీ విభాగము ద్వారా నర్సరీలందు 7 లక్షల 15 వేల 500 మొక్కలు పెంచి, ఇప్పటి వరకు 3 లక్షల 47 వేల 140 మొక్కలు పంచగా, ఇప్పటి వరకు 2 లక్షల 45 వేల 90 మొక్కలు నాటుట జరిగిందని, ప్రస్తుతం భారత ప్రధాని పిలుపు మేరకు అమ్మపేరు మీద ఒక మొక్క నాటుట కార్యక్రమం ద్వారా మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరానికి 120 హెక్టార్లలో మొక్కలు నాటడం లక్ష్యం కాగా, లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందని, 2 వేల 585 హెక్టార్లలో అటవీ సంరక్షణ అభవృద్ధి కొరకు 4 కోట్ల 70 వేల రూపాయిలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శనలు : పోలీసు కవాతు మైదానంలో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, డ్వాఆమా, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ, అటవీశాఖ, వ్యవసాయం అనుబంధశాఖలు, విద్యా శాఖ, సమగ్రశిక్ష,సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ శాఖలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందరినీ ఆకట్టుకున్న జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ శకటానికి ప్రథమ బహుమతి, అటవీశాఖకు ద్వితీయ బహుమతి, ఐసిడిఎస్ శకటానికి తృతీయ బహుమతి, ఐసిడిఎస్ శకటానికి తృతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు మంత్రి నారాయణ,కలెక్టర్ ఆనంద్ జ్ఞాపికలను అందజేశారు.

దేశ భక్తి ఉప్పొంగేలా సాంస్కృతిక ప్రదర్శనలు : పోలీసు కవాతు మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి ఉప్పొంగేలా సాగాయి. దర్గామిట్ట జిల్లా పరిషత్ హైస్కూల్, గొలగమూడిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, సంతపేటలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, చంద్రశేఖరపురం ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, బుజబుజ నెల్లూరు శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సంగ్రామంలో అశువుల బాసిన మహనీయుల త్యాగనిర